

# తపస్వి - క్రీడా / సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )




## 6, 6, 6, 6, 6, 6,..

## వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు..!




ఇంగ్లాండ్‌లో జరుగుతున్న మెట్రో బ్యాంక్ వన్డే కప్‌లో హాంప్‌షైర్ బ్యాటర్ టోబీ అల్బర్ట్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. మైదానంలో నాన్‌స్టాప్‌గా విరుచుకుపడిన అతను **వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు** బాది క్రికెట్ ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. 21 పరుగుల వద్ద క్యాచ్ డ్రాప్ అయి లభించిన అవకాశాన్ని చక్కగా టపయోగించుకుని కేవలం 37 బంతుల్లోనే **86 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్** ఆడి హాంప్‌షైర్ జట్టుకు భారీ స్కోరు అందించాడు.

## భారత్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందే

## శ్రీలంకకు బిగ్ షాక్..




భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం శ్రీలంకలో పర్యటిస్తుంది. ఆగస్టు 15 నుంచి ఇరు జట్ల మధ్య 2 మ్యాచ్‌ల కీలక టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. అయితే ఈ సిరీస్ ప్రారంభానికి ముందు శ్రీలంక క్రికెట్ బోర్డుకు పెద్ద షాక్ తగిలింది. తమ మాజీ హెడ్ కోచ్ చండిక హతురుసింగ్‌తో కాంట్రాక్ట్ రద్దు విషయంలో నడుస్తున్న చట్టపరమైన వివాదాన్ని పరిష్కరించుకోవడానికి శ్రీలంక క్రికెట్ ఏకంగా **1,64,000** అమెరికన్ డాలర్లను (భారత కరెన్సీలో సుమారు **రూ. 1.56 కోట్లు)** సెటిల్మెంట్ కింద చెల్లించాల్సి వచ్చింది.

## గోల్ కొట్టిన ఆనందంలో జంప్..



రియో: బ్రెజిల్ లో ఓ గమ్మత్తు ఘటన జరిగింది. ఫుట్‌బాల్ టోర్నీలో ఓ ప్లేయర్ గోల్ కొట్టిన సందర్భాన్ని ఎంజాయ్ చేయబోయి.. అనుకోకుండా అతను స్టేడియం టన్నెల్‌లో పడ్డాడు. కోరిటిబా క్లబ్ డిఫెండర్ జేసి మరనసవో.. చాపకోనిస్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గోల్ కొట్టాడు. అయితే గోల్ పోస్టు నుంచి సంబరాలు చేసుకుంటూ ప్రేక్షకుల వైపు వెళ్లాడు. బోర్డు వెనుక ఉన్న ఆ ఫ్లట్‌ఫేస్ ఘటనకేయాడు. బంట్ను వైపటుక దున్న ప్రదం టన్నెల్‌లో ఆ ప్లేయర్ పడ్డిపోయాడు. ఈ ఘటన నవ్వు తెప్పిస్తున్నా.. గోల్ సంబరం వల్ల ఆ ప్లేయర్ తీవ్రంగా గాయపడ్డాడు.

## చరిత్ర సృష్టించిన

## 'స్పైడర్ మ్యాన్'

## రూ. 500 కోట్ల క్లబ్‌లో




హాలీవుడ్ అడ్వెంచర్ మూవీ 'స్పైడర్ మ్యాన్ : బ్రాండ్ న్యూ డే' ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాస్తోంది. రిలీజైన రోజు నుంచి భారీ కలెక్షన్లతో దూసుకెళ్తున్న ఈ సినిమా తాజాగా **రూ.500 కోట్ల క్లబ్**‌లో చేరింది. దీంతో భారత్‌లో ఈ మైల్‌స్టోన్ అందుకున్న హాలీవుడ్ తొలి సినిమాగా స్పైడర్ మ్యాన్ బ్రాండ్ న్యూ డే అరుదైన ఘనత సాధించింది. డేనియల్ క్రిటన్ తెరకెక్కించిన ఈ సినిమా జులై 31న విడుదలైంది. గడిచిన 11 రోజుల్లోనే ఈ చిత్రం **రూ.500 కోట్ల క్లబ్**‌లో చేరింది. ఈ మేరకు సోనీ పిక్చర్స్ సంస్థ అధికారికంగా ప్రకటించింది.



## కిరణ్ అబ్బవరం పాన్ ఇండియా జర్నీ షురూ

'క', 'కె ర్యాంప్', 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాలతో గ్రాండ్ సక్సెస్‌లు అందుకున్నారు టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం. అయితే ఇప్పుడు లేటెస్ట్‌గా ఆయన కెరీర్‌లో ఫస్ట్ టైమ్ ఓ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. కిరణ్ అబ్బవరం. 15వ సినిమాగా 'ఇంద్రపుత్ర' తెరకెక్కనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.. ఆ సినిమాను ప్రముఖ ప్రొడక్షన్ హౌస్ జీ స్టూడియోస్ నిర్మిస్తోంది. ఆ చిత్రంతో శ్రీకాంత్ పుష్పాల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.

